మంత్రి కేటీఆర్ హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో తీగల భూంలింగంగౌడ్ చేరిక

మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన తీగల భూంలింగ గౌడ్‌ను అభినందిస్తున్న ఎంపీ బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డి

చేగుంట, అక్టోబర్ 24: ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రజలకు సుపరిపాలన బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని, పార్టీకి దూరమై తిరిగి బీఆర్ఎస్‌లో చేరిన చేగుంట పట్టణానికి చెందిన తీగల భూంలింగం గౌడ్ అన్నారు. మెదక్ ఎంపీ బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్తప్రభాకర్‌రెడ్డి ఆయనకు శాలువతో సన్మానించి, అభినందించారు. ఈ సందర్భంగా తీగల భూంలింగంగౌడ్, మెదక్ ఎంపీ కొత్త ప్రబాభాకర్‌రెడ్డికి విజయ దశిమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ జెండా ఎగురబోతున్నదని, బీఆర్ఎస్ దుబ్బాక అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపించేందుకు అందరూ కలిసి కట్టుగా కృషి చేస్తామని భూంలింగంగౌడ్ తెలిపారు. కార్యక్రమంలో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీ ముదాం శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, ఇబ్రహీంపూర్ సొసైటీ మాజీ చైర్మన్ నారాయణరెడ్డి, వైస్ చైర్మన్ తానీశా, బీ కొండపూర్ ఉపసర్పంచ్ తోట రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిన గజగట్లపల్లి 50 మంది కాంగ్రెస్ కార్యకర్తలు

గులాబీ గూటికి కాంగ్రెస్ నాయకులు

మెదక్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండల పరిధిలోని గజగట్లపల్లికి చెందిన గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు గోపాల్‌తోపాటు 50 మంది కాంగ్రెస్‌కు చెందిన నాయకులు, కార్యకర్తలు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. మెదక్‌లోని పార్టీ కార్యాలయానికి గజగట్ల పల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. వారికి మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దేవేందర్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాజు, మత్స్యకారుల సంఘం అధ్యక్షుడు వెంకటి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు భారీ మెజారిటీ ఖాయం

- ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

రామాయంపేట, అక్టోబర్ 24: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మెదక్ ఎమ్మెల్యే అసెంబ్లీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని ఇఫ్కో డైరెక్టర్ మాధవ రెడ్డిగారి దేవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రామాయంపేట క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన ఆయన రామాయంపేట, నిజాంపేట మండలాల టీఆర్ఎస్ నేతలు కలిసి విజయ దశిమి సంబురాలు జరుపుకొన్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విజయదశిమి విశిష్టత చాలా గొప్పదన్నారు. సమాజంలో ఎంత దూరంలో ఉన్నా గ్రామాల్లోకి వచ్చి బతుకమ్మ, దసరా ఉత్సవాలు జరుపుకొంటాన్నారన్నారు. మెదక్ అసెంబ్లీలో బీఆర్ఎస్ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వేల కోట్లతో మెదక్‌ను అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సమావేశంలో రామాయంపేట పురపాలిక చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్, నిజాంపేట ఎంపీపీ దేశెట్టి సిద్దిరాములు, పీఏసీఎస్ చైర్మన్ బాదె చంద్రం, ఏఎంసీ మాజీ చైర్మన్ సరాప్ యాదగిరి, పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గజవాడ నాగరాజు, నిజాంపేట మండల పార్టీ అధ్యక్షుడు పరుపాటి సుధాకర్‌రెడ్డి ఉన్నారు.



రామాయంపేట విలేకరులతో మాట్లాడుతున్న ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి

మంత్రి హరీశ్‌రావుకు పలువురి శుభాకాంక్షలు

అందోల్: మంత్రి హరీశ్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే క్రాంతికిరణ్, భిక్షపతి

వట్‌పల్లిలో దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే



శేరి సుభాష్‌రెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే పద్మారెడి



చేగుంట: వడియారంలో ప్రత్యేక పూజల్లో మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

మెదక్, అక్టోబర్ 24 (నమస్తే తెలంగాణ): దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిని మంగళవారం కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శేరి స్వగ్రామం హవేళీఘనపూర్ మండలం కుచన్‌పల్లిలోని ఎమ్మెల్సీ వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట హవేళీఘనపూర్ ఎంపీపీ నారాయణరెడ్డి, మెదక్ పీఏపీఎస్ చైర్మన్ హన్మంతరెడ్డి, హవేళీఘనపూర్, పార్టీ మెదక్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, అంజాగౌడ్, బీఆర్ఎస్‌వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీశ్, నాయకులు గోపాల్‌రావు, శేఖర్‌రెడ్డి, బయన్న, రేఖమయ్య ఉన్నారు.

దర్గామాతా వద్ద ఎంపీ ప్రత్యేక పూజలు

చేగుంట, అక్టోబర్ 24: చేగుంట మండలంలోని వడియారంలో ఏర్పాటు చేసిన దుర్గామాత విగ్రహం వద్ద మెదక్ ఎంపీ, దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్, జడ్పీటీసీలు ముదాం శ్రీనివాస్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మంచికట్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, సర్పంచ్ వడ్డెపల్లి తిరుమల నర్సింహులు, ఎంపీటీసీ బక్కి లక్ష్మీ రమేశ్, నాయకులు నదీమ్, భక్తులు పాల్గొన్నారు.

అంజన్న సన్నిధిలో ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే పూజలు

శివ్వంపేట అక్టోబర్ 24: శివ్వంపేట మండలం చిన్న గొట్టిముక్ల పంచాయతీ పరిధిలోని శ్రీచాకరిమెట్ల సహకార ఆంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ ఫౌండర్ చైర్మన్ భాస్కరరాయిని ఆంజనేయ శర్మ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేసీ వివేకానంద హాజరై, పూజలు చేశారు. వారిని ఆలయ మర్యాదల ప్రకారం శాలువాతో సన్మానించారు. వారితో అర్చకులు దేవీప్రసాద్ శర్మ, ప్రభురాజశర్మ, దేవదత్తుశర్మ ఉన్నారు.

శివ్వంపేట: ఆంజనేయస్వామి పూజల్లో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ఆంజనేయుడి పూజలో ఎమ్మెల్యే వివేకానంద

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి: మెదక్ ఎస్పీ

మెదక్ అర్బన్, అక్టోబర్ 24: మెదక్ జిల్లాలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి వర్గవిభేదాలు లేకుండా అల్లర్లు జరగకుండా ప్రజలంతా సహకరించాలని ఎస్పీ రోహిణి ప్రియదర్శిని అన్నారు. మంగళవారం మెదక్‌లోని ఇందిరాగాంధీ స్టేడియం ధ్యాన్‌చంద్ చౌరస్తా వద్ద పారా మిలిటరీ దళాల ఫ్లాగ్ మార్చ్ ప్రారంభించి, వారితో కలిసి పట్టణంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీ, గాంధీనగర్, సుభాష్‌నగర్, దాయరా, ఫతేనగర్, పెద్ద బజార్, మసీదు, నవపేట్, ఓల్డ్ బస్టాండ్ శాంతినగర్, నర్సిఖేడ్ వీధులు, అనంతరం మెదక్ రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రాజ్‌పల్లి గ్రామంలోని వీధుల్లో కవాత్ నిర్వహించారు. పారా మీటర్ దళాలలకు ఎన్నికలకు సంబంధించి తగు సూచనలు చేశారు. ఎలక్షన్ కమిషన్ సూచించిన గైడెన్స్ ప్రకారం విధులు నిర్వహించాలని, రాబోయే శాసన సభ ఎన్నికల సందర్భంగా ఇప్పటి నుంచే సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. గ్రామంలోని ప్రజలంతా ఎలాంటి గొడవలు లేకుండా ప్రశాంతంగా ఉన్నప్పుడే గ్రామం, జిల్లా అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్, మెదక్ డీఎస్పీ ఫణీంద్ర, పట్టణ సీఐ వెంకట్, మెదక్ రూరల్ సీఐ రాజశేఖర్‌రెడ్డి, పారా మిలిటరీ బలగాలు పాల్గొన్నారు.

పారామిలటరీ దళాలతో కవాతులో పాల్గొన్న అదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్

జోగిపేట ఠాణాలో ఎస్పీ రూపేశ్ తనిఖీలు

అందోల్, అక్టోబర్ 24: జోగిపేట పోలీస్ స్టేషన్‌ను సంగారెడ్డి ఎస్పీ రూపేశ్‌కుమార్ సీఐ నాగరాజుతో మంగళవారం తనిఖీ చేశారు. ఠాణాను వివరాలు సేకరించారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలు, సమస్యాత్మక కేంద్రాల గురించి అడిగి తెలుసుకున్నారు. రోజూ వాహనాల తనిఖీ చేపట్టాలని, గ్రామాల్లో గస్తీ పెంచి, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఎన్నికలు ముగిసే వరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రజలతో మంచి స్నేహభావం పెంపొందించుకోవాలన్నారు. సమస్యాత్మక కేంద్రాలు ఎక్కడ ఉన్నాయో గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. స్థానిక ఎస్సై విజయ్‌కుమార్ ఎస్పీకి మొక్కను బహూకరించి స్వాగతం పలికారు. అనంతరం ఠాణాలో రికార్డులు పరిశీలించి, క్లైంటేటును అడిగి తెలుసుకున్నారు.